APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 41 గుంటూరు, మంగళవారం 21- 10 - 2025 పేజీలు : 4 వెల. 2






**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం. 29వ వార్డు నందు సయ్యద్ వారి నామకరణ వేడుకకు హాజరై చిన్నారి ని ఆశీర్వదించిన.శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు
ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేవతి సుబ్బారావు (మెమెంటో) ఆద్వర్యంలో అన్నం మరియు దివ్వేల కు చిరుసత్కారం.



పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని గాంధీ చౌక్ లో ఉన్న కాత్యాయని జ్యూయలరీ షాప్ లో అధినేత దేవతి సుబ్బారావు ఆద్వర్యంలో నిన్న అనగా ఆదివారం ఉదయం మంగళగిరిలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు ఉపాధ్యక్షులు గా ప్రమాణ స్వీకారము చేసిన అన్నం మురళీ శ్రీనివాస్ మరియు దివ్వెల శ్రీనివాసరావు ను సోమవారం ఉదయం సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవతి సుబ్బారావు,కొత్త లక్ష్మయ్య,కొత్త రామక్రిష్ణ,సీనియర్ న్యాయవాది మర్రి సుబ్బారెడ్డి,మట్టా దుర్గాప్రసాద్, దేసు సోమశేఖర్,ఏలూరి నాగేశ్వరరావు మరియు బాలనాగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యువజన కార్యకర్తకూ ఎనలేని గౌరవం

**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 20.** జి.మామిడాడలో అట్టహాసంగా యువజన విభాగం మండల సమావేశం. వైయస్ఆర్‌సీపీలో ప్రతి యువజన విభాగం కార్యకర్తనూ భవిష్యత్తులో ఎమ్మెల్యే స్థాయిలో గౌరవిస్తామని పార్టీ అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు.

పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి విజయరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండల యువజన విభాగం కార్యకర్తల సమావేశం అట్టహాసంగా జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే యువజన కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవులు ఇస్తామని ప్రకటించారు. సమావేశం ఏర్పాటు చేసిన విజయరెడ్డితో పాటు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పడాల దుర్గారెడ్డికి అభినందనలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు, కూటమి నాయకులు చేస్తున్న బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమాలకు ఎవరూ భయపడేది లేదన్నారు. ఈ సమావేశానికి వందల సంఖ్యలో యువత హాజరు కావడమే దీనికి నిదర్శనమన్నారు.

వచ్చేది మళ్లీ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. ఇప్పుడు దౌర్జన్యాలు, దాడులు, అక్రమాలకు పాల్పడే వారు భారీగా మూల్యం చెల్లించుకోక తప్పదని గట్టిగా హెచ్చరించారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కోసం నడుం బిగించిన మున్సిపల్ అధికారులు




సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం బృందం సత్తెనపల్లి పట్టణంలోని గురువారం నాడు ప్రతి షాప్ దగ్గర సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని, ఒక వేళ వాడితే 10 వేల రూపాయల పెనాల్టీ వెయ్యొచ్చు అని అండర్ టేకింగ్ తీసుకుంటున్నాము అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. స్వచ్చంధం గా అడిగిన వెంటనే ప్రజలు ముందుకొస్తున్నారు అని, త్వరలో చాలా వరకు మార్పు ఆశిస్తున్నాము అని సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ విజయ సారధి మరియు పారిశుధ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

## తోటి కళాకారుడికి అండగా నిలిచిన డాన్స్ మాస్టర్స్



**క్రైం కౌంటర్ రిపోర్టర్ దివాకర్** సాంఘిక నాటకరంగ పిడుగురాళ్ల డ్యాన్స్ మాస్టర్ మొగిలి. మణికుమార్ భార్య మొగిలి వెంకటరమణ ఈనెల 7వ తేదీ మృతి చెందగా సోమవారం వారి స్వగ్రామం చర్లగుడిపాడు గ్రామంలో పెద్దకర్మ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పల్నాడు డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర సాంఘిక నాటక కళాకారులు సీనియర్ ఆర్టిస్టులు డ్యాన్స్ మాస్టర్స్ డైరెక్టర్స్ పాల్గొని మొగిలి వెంకటరమణ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు డాన్స్ మాస్టర్ మనీ ని ఓదార్చి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక నాటక కళాకారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు షేక్ సైనావలి, పల్నాడు డాన్స్ మాస్టర్ అసోసియేషన్ డ్యాన్స్ మాస్టర్ గోలి 50, డాన్స్ మాస్టర్ రాజేష్ గామలపాడు, డాన్స్ మాస్టర్ గోవిందు దాచేపల్లి, డాన్స్ మాస్టర్ 25 గోలి, డాన్స్ మాస్టర్ దివాకర్ ఒప్పిచర్ల డైరెక్టర్స్ జమ్మలమడక హనుమరాజు, వెంకటరామిరెడ్డి మరియు నాటక సమాజాల వారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ మనీకి ఆర్థిక సహాయం అందించిన నాటక సమాజం వారికి డైరెక్టర్ కు డాన్స్ మాస్టర్స్ నాటకం సెట్టింగ్ వారికి లేడీ ఆర్టిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కుటుంబసభ్యులతో ఘనంగా దీపావళి సంబరాలు చేసుకున్న సీఎం చంద్రబాబు




## చీరాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





**చీరాల క్రైమ్ కౌంటర్ ప్రతినిధి రత్నం :** దీపాల పండుగగా ప్రసిద్ధి చెందిన దీపావళి సందర్భంగా చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% రావణాసుర వధ అనంతరం శ్రీరాముడు సీతామాతతో కలిసి అయోధ్యకు చేరుకున్న రోజు జ్ఞాపకార్థం దీపావళిని జరుపుకుంటామని, అలాగే శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై నరకాసురుడిని సంహరించిన రోజు కూడా దీపావళిగా జరుపుకుంటామని తెలిపారు. అజ్ఞాన చీకట్లను పారద్రోలి మన జీవితాల్లో వెలుగు నింపే ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలందరికీ లభించాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు నిండిపోవాలని కోరుకుంటూ ఆయన ప్రజలకు, చీరాల నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గుంజ గంగారావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** దీపాల పండుగగా ప్రసిద్ధి చెందిన దీపావళి సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు సోమవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు గుంజ గంగారావుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% రావణాసుర వధ అనంతరం శ్రీరాముడు సీతామాతతో కలిసి అయోధ్యకు చేరుకున్న రోజు జ్ఞాపకార్థం దీపావళిని జరుపుకుంటామని, అలాగే శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై నరకాసురుడిని సంహరించిన రోజు కూడా దీపావళిగా జరుపుకుంటామని తెలిపారు. అజ్ఞాన చీకట్లను పారద్రోలి మన జీవితాల్లో వెలుగు నింపే ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలందరికీ లభించాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు నిండిపోవాలని కోరుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజానీకానికి కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పండగ వేళ.. ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్




అమరావతి, అక్టోబర్ 20: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే న్యూస్ చెప్పింది ప్రభుత్వం. ఏపీ ఉద్యోగులకు, పెన్షనర్లకు దీపావళి పండగ కానుకను అమలులోకి తీసుకొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏను విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వం ఈరోజు (సోమవారం) ఉత్తర్వులు జారీ చేసింది. 2024 జనవరి 1 నుంచి డీఏను 3.64 శాతం పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. డీఏ పెంపు 2024 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. పెన్షనర్లు/ కుటుంబ పెన్షనర్లకు చెల్లించాల్సిన డియర్నెస్ రిలీఫ్ (%ణ=%) 3.64% పెంచింది ప్రభుత్వం. 2024 జనవరి 1 నుంచి అమలులోకి రానున్న 3.64 శాతం డీఆర్ పెంపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏపీసీఎఫ్ ఎంఎస్ సీఈవోని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొత్త డీఏతో పాటు బకాయిలు కూడా త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కాగా.. ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా... జగన్ ప్రభుత్వ హయాంలో బకాయి పెట్టిన డీఏలలో ఒకటి విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగులకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి రోజు ఒక డీఏ విడుదల చేస్తూ సర్కార్ ఉత్తర్వులు ఇచ్చింది.

## ఉపాధిలో దొంగ మస్టర్లకు చెక్



ఉపాధి హామీ పథకంలో దొంగ మస్టర్లకు ఇక చెక్ పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలతో పాటు ఎన్ఎంఎంఎస్ యాప్‌తో అక్రమాలను కట్టడి చేయనున్నారు. గతంలో మన రాష్ట్రం టీసీఎస్ ద్వారా అభివృద్ధి చేసిన ఎన్ఆర్‌జీవీ సాఫ్ట్‌వేర్ స్థానంలో కేంద్ర ప్రభుత్వ ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ వచ్చిన తర్వాత అందులోని లోపాలను ఆసరా చేసుకుని దొంగ మస్టర్లు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ దొంగ మస్టర్లను కట్టడి చేయడం అధికార యంత్రాంగానికి తలనొప్పిగా మారింది. గత వైసీపీ ప్రభుత్వంలో యథేచ్ఛగా దొంగ మస్టర్ల నమోదుతో గ్రామాల్లో ఉపాధి పనుల వాతావరణం దెబ్బతింది. అప్పట్లో మండల కార్యాలయాల్లో కూర్చొని మస్టర్లు నమోదు చేయడం ద్వారా శ్రామికులు క్షేత్రస్థాయిలో పనికి రావడం మానేశారు. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శ్రామికులతో తిరిగి ఉపాధి పనులు చేయించడం కష్టంగా మారింది. దొంగ మస్టర్ల వ్యవహారం కొనసాగుతూనే వచ్చింది. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు దొంగ మస్టర్లను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. దీంతో పాటు కేంద్రం దొంగ మస్టర్ల కట్టడికి ఎన్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీసు) యాప్‌ను అమల్లోకి తెచ్చింది. సిబ్బంది ఈ యాప్ ద్వారా పని ప్రదేశాల్లో శ్రామికుల ఫోటోలు తీస్తారు. ఫేస్ రికగ్నిషన్ ద్వారా కూలీలు ఆ రోజు పనికి హాజరైనట్లు గుర్తిస్తుంది. దీంతో శ్రామికుడికి ఆ రోజు వేతనం మంజూరవుతుంది. ఈ యాప్‌లో రోజుకు రెండుసార్లు ఫోటోలు తీస్తారు.

నకిలీ జాబ్‌కార్డుల కట్టడిఉపాధి హామీ పథకంలో ఇప్పటి వరకు నకిలీ జాబ్‌కార్డుల కారణంగానే ఎక్కువ దొంగ మస్టర్లు నమోదవుతున్నాయి. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబానికి వంద రోజుల పని కల్పిస్తారు. గ్రామాల్లో కొన్ని చోట్ల ఆయా కుటుంబసభ్యుల్లో ఒకరినో, ఇద్దరినో వేరు చేసి సింగిల్ జాబ్‌కార్డులను క్రియేట్ చేస్తారు. తద్వారా ఆ కార్డులకు కూడా వంద రోజుల పని అవకాశం ఏర్పడుతుంది. దీంతో పనులు చేయకుండానే మస్టర్లు వేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విధంగా ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, రాజకీయపార్టీల కార్యకర్తలు అక్రమాలకు పాల్పడి ఉపాధి పథకం స్ఫూర్తిని దెబ్బతీశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నకిలీ జాబ్‌కార్డుల కట్టడికి శ్రీకారం చుట్టింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి సూచనల మేరకు రాష్ట్ర సోషల్ ఆడిట్ డైరెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ రంగంలోకి దిగి 5,400 పంచాయతీల్లో ఉన్న నకిలీ జాబ్‌కార్డులను ఏరివేసింది. సుమారు 50 వేలకు పైగా నకిలీ జాబ్‌కార్డులను రద్దు చేశారు. దీంతో అక్రమాలకు అడ్డాగా ఉన్న సింగిల్ జాబ్‌కార్డుల బెడద తగ్గింది.ఉపాధి శ్రామికులకు ఈ-కేవైసీరాష్ట్రంలో ఉపాధి పథకంలో పనిచేసే ప్రతి శ్రామికుడి ఉపాధి జాబ్‌కార్డును ఈ-కేవైసీ చేసేందుకు గ్రామీణాభివృద్ధిశాఖ శ్రీకారం చుట్టింది. ప్రతి జాబ్‌కార్డును ఆయా శ్రామికుడి ఆధార్ నంబర్‌తో లింక్ చేస్తారు. దీంతో ఫేస్ రికగ్నిషన్‌కు సులభంగా ఉంటుంది. శ్రామికుడి ఫోటో తీయగానే.. ఆ ఫోటోతో ఆధార్ లింక్ అయి, హాజరును గుర్తిస్తుంది. దీంతో కచ్చితంగా గ్రామంలో ఉంటూ పనికి వచ్చిన శ్రామికుడికే మస్టర్ నమోదవుతుంది. దొంగ మస్టర్లు వేయాలన్న ప్రయత్నాలకు చెక్ పడుతుంది. ప్రస్తుతం ఈ-కేవైసీ ప్రక్రియను ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారానే చేపడుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఎన్ఎంఎంఎస్ ద్వారా ఫోటోలు తీసి హాజరును గుర్తిస్తారు. దీంతో దొంగ మస్టర్లపై వస్తున్న ఫిర్యాదుల వెల్లువ తగ్గుతుందని భావిస్తున్నారు. దొంగ మస్టర్ల కట్టడికి సోషల్ ఆడిట్ విభాగం ఇప్పటికే డేగ కళ్లతో తనిఖీలు చేపడుతోంది.

## విద్యార్థులు మిస్సింగ్.. తెల్లార్లు శ్రమించి గుర్తించిన పోలీసులు

ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 20: ముగ్గురు గురుకుల విద్యార్థుల జీవితాల్లో దీపావళి వెలుగులను నింపారు పోలీసులు. అదృశ్యమైన విద్యార్థుల కోసం పోలీసులు రాత్రింబవళ్లు శ్రమించి ఎట్టకేలకు వారిని కనుగొన్నారు. తిరువూరు డా.బిఆర్ అంబేద్కర్ గురుకులంలో అదృశ్యమైన ముగ్గురు విద్యార్థులు ఆచూకీ లభ్యమైంది. విజయవాడ వెళ్లే రోడ్డులోని హై లెవెల్ బ్రిడ్జి కింద ముగ్గురు విద్యార్థులను కాప్స్ గుర్తించారు. విద్యార్థుల ఆచూకీ కోసం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఎట్టకేలకు విద్యార్థులు సురక్షితంగా ఉండడంతో పోలీసులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులను కనుగొన్న పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.కాగా.. జిల్లాలోని తిరువూరులోని డా. బీ ఆర్ అంబేద్కర్ గురుకులంలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యం తీవ్ర కలకలం రేపింది. ఏ. కొండూరు మండలం గొల్లమందల గ్రామానికి చెందిన అన్నదమ్ములైన 6, 7 తరగతి చదువుతున్న మంకెన రిత్విక్ సాయి మణికంఠ, చంద్రశేఖర్.. ఏ. కొండూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి ఉల్లింద్ర సాయిగణేష కనిపించకుండా పోయారు. నిన్న (ఆదివారం) సాయంత్రం నుంచి విద్యార్థులు కనిపించకపోవటంతో ఉపాధ్యాయులు గాలించారు.



అయినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు పాఠశాల ఉపాధ్యాయులు. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు.. గురుకుల పాఠశాలకు చేరుకుని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. రాత్రంతా గాలించగా... ఎట్టకేలకు ఆ ముగ్గురు విద్యార్థుల ఆచూకీ లభించడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## కొత్త అల్లుడికి మామ అదిరిపోయే సర్‌ప్రైజ్... ఇట్స్ వెరీ స్వీట్



పశ్చిమగోదావరి, అక్టోబర్ 20: కొత్త అల్లుడికి సరికొత్త వంటకాలతో స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు అత్తింటి వారు. ఈ ఘటన పశ్చిమ గోదావరి జిల్లాలో చోటు చేసుకుంది. గోదావరి జిల్లాలంటేనే ఆతిథ్యానికి పెట్టింది పేరు. ఇక పండుగలకు కొత్త అల్లుడు ఇంటికి వస్తే వారి ఆతిథ్యం అబ్బురంగా ఉంటుంది. కొత్త అల్లుడికి వివిధ రకాల వంటకాలు, కొత్త బట్టలు ఇచ్చి ఆనందపరుస్తుంటారు. కొన్ని చోట్ల అల్లుడికి వంద రకాల వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేస్తుంటారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలోనూ తులసీ రాంబాబు అనే వ్యక్తి తన అల్లుడికి పసందైన భోజనాలతో కడుపునింపేశాడు. ఇప్పుడీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెళ్లైన తరువాత వచ్చే పండుగలకు కొత్త అల్లుళ్లకు అత్తింటి వారు జరిపే మర్యాదలు అంతా ఇంతా కాదు. సాధారణంగా సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్త అల్లుళ్లకు కొత్త రకాల వంటకాలను రుచి చూపించడం జరుగుతుంది. అలాగే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కూడా కొందరు తమ అల్లుళ్లకు అదిరిపోయే అతిథ్యం ఇస్తుంటారు. జిల్లాకు చెందిన తులసీ రాంబాబు అనే వ్యక్తి కూడా తన అల్లుడికి వివిధ రకాల కమ్మనైన వంటకాలను రుచి చూపించాడు. వంటకాలు అంటే ఒకటో రెండో అనుకునేరు ఏకంగా 200 రకాల వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేసి అల్లుడిని ఆశ్చర్యపోయేలా చేశాడు.జిల్లాలోని వీరవాసరం గ్రామానికి చెందిన తులసీ రాంబాబు.. ఇటీవల తన కుమార్తెకు వివాహం జరిపించాడు. వీరవాసరం కు చెందిన తులసీ రాంబాబు దంపతులు తన కుమార్తె గోవర్ధినిని విశాఖపట్నానికి చెందిన రాహుల్‌కు ఇచ్చి ఈ నెల 11 వ తేదీన ఘనంగా వివాహం జరిపించారు. పెళ్లైన తరువాత తొలిసారిగా దీపావళి పండగకి ఇంటికి వచ్చాడు అల్లుడు రాహుల్. ఇక ఏముంది తమదైన స్టైల్లో మర్యాదలతో అత్తింటి వారు కొత్త అల్లుడిని ముంచెత్తారు. దీపావళికి వచ్చిన అల్లుడు కోసం వంద రకాల నాన్ వెజ్ రకాలు, వెజ్, పిండి వంటలు, స్వీట్స్ కలిపి మరో వంద రకాలు మొత్తం రెండు వందల రకాల వంటకాలను తయారు చేయించారు తులసీ రాంబాబు. వంద రకాల నాన్ వెజ్ ఐటమ్స్ చూసి అల్లుడు రాహుల్ ఆశ్చర్యపోయాడు. 100 రకాల నాన్ వెజ్ వెరైటీలతో కలిపి మొత్తం 200 వందల రకాల వంటకాలను అల్లుడు రాహుల్, కుమార్తె గోవర్ధినికి తులసీ రాంబాబు స్వయంగా వడ్డించారు. ఇన్ని రకాల వంటకాలను చూసిన అల్లుడు ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇటువంటి మర్యాదను ఎప్పుడూ చూడలేదని, తన మామగారికి థ్యాంక్స్ చెప్పాడు. గోదావరి వాసులు మర్యాద అంటేనే ఆప్యాయతతో ఉంటుందని తొలిసారి దీపావళి పండుగకు వచ్చిన కొత్త అల్లుడికి అన్ని రకాల వంటలతో విందు ఏర్పాటు చేశామని అన్నారు తులసీ రాంబాబు. మొదటి సారిగా దీపావళి పండగకి అల్లుడిని, కూతురిని ఇంటికి తీసుకువచ్చాని, అల్లుడిని సర్‌ప్రైజ్ చేసేందుకు ఎక్కువ నాన్ వెజ్ రకాలు వంటకాలు ఏర్పాటు చేస్తానని తులసీ రాంబాబు వెల్లడించారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో బాణసంచా పేలుడు



పార్వతీపురం/బెలగాం, అక్టోబరు19: జిల్లాకేంద్రం పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం బాణసంచా పేలుడు సంభవించింది. దీంతో నలుగురు తీవ్రంగా గాయాలపాలయ్యారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. విజయనగరం నుంచి పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఆదివారం ఓ బస్సు చేరుకుంది. సమీపంలోనే ఆర్టీసీ పార్సిల్ కార్యాలయం ఉండడంతో ఎప్పటిలానే ఓ కళాసి ఆ బస్సులో సామాన్లు దించేందుకు వెళ్లాడు. మందుగుండు సామగ్రి ఉందని తెలియక ఓ లగేజ్ బాక్స్‌ను పార్సిల్ కౌంటర్ వద్దకు తీసుకొచ్చి కిందకు దించగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. దీంతో ప్రయాణికులు, స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. భారీ శబ్దానికి బెంబేలెత్తిపోయారు. పేలుడు ధాటికి పార్సిల్ కౌంటర్ షెడ్ పైభాగం, అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో కళాసి రెడ్డి రమేష్, బస్సు డ్రైవర్ తెర్లి రవి, తోపుడు బండి కార్మికుడు సుందరరావు, మరో వ్యక్తి కె.రమేషకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పార్వతీపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం రవి, ఆర్.రమేషను మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు, కె.రమేషను విజయనగరం మహా రాజా ఆసుపత్రికి తరలించారు. ఎస్పీ మాధవరెడ్డి సిబ్బందితో అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. కాగా, విజయనగరంలోని పార్సిల్ బుక్ చేసిన వారి ఫోన్ నెంబర్, పార్వతీపురంలోని పార్సిల్ తీసుకునే వారి ఫోన్ నెంబర్ ఒకటే ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్సిల్ పంపిన వ్యక్తి జియ్యమ్మవలస నిమ్మలపాడు గ్రామానికి చెందిన కిషోర్ కుమార్ అని తెలుస్తోంది. 25 కేజీల జనరల్ ఐటమ్ పేరుతో పార్సిల్ బుక్ అయినట్లు రశీదు ఉందని ఆర్టీసీ కొరియర్ సర్వీసు అధికారులు చెబుతున్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే విజయచంద్ర పరామర్శించారు.

## రేపు అల్పపీడనం 2 రోజుల్లో వాయుగుండంగా బలోపేతం

దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంపై ఆవరించిన ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ తర్వాత 48 గంటల్లో అది పశ్చిమవాయవ్యంగా పయనిస్తూ వాయుగుండంగా బలపడనుందని, దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు మధ్య తీరం దాటనుందని వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. అయితే, వాయుగుండం మరింత బలపడి తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోస్తా జిల్లాలపై అధిక ప్రభావం ఉంటుందన్నారు. అల్పపీడనం తీరం దిశగా వచ్చే క్రమంలో వర్షాలు పెరగనున్నాయి. దీనికితోడు బంగాళాఖాతం నుంచి వీస్తున్న తూర్పుగాలుల ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల ఆదివారం వర్షాలు కురిశాయి. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నెల్లూరులో 4.9, విజయనగరం జిల్లా గొల్లపాడులో 4.3, పాలేరులో 4.1, అల్లూరి జిల్లా కాకరపాడులో 3.9 సెంటీమీటర్ల వాన పడింది. సోమవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. సోమ, మంగళవారాలు కొన్నిచోట్ల భారీ వర్షాలు, బుధ, గురు, శుక్రవారాలు శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి జిల్లా వరకు పలుచోట్ల భారీ, అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇది వ్యవసాయ పంటలపై ప్రభావం



చూపుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా, సోమవారం బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మంగళవారం పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# నా భర్తది కుల హత్య కాదు

**హరిశ్చంద్రప్రసాద్ కొన్నాళ్లుగా బెదిరిస్తున్నారు.. లక్ష్మయ్య నాయుడి భార్య వెల్లడి**

**హత్యపై సీఎం సీరియస్.. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకోవాలని మంత్రులకు ఆదేశం.. హుటాహుటిన గ్రామానికి అనిత, నారాయణ బాధిత కుటుంబానికి పరామర్శ.. ప్రభుత్వం, పార్టీ తరఫున సాయానికి హామీ**

**బాధితులను ఫోన్‌లో పరామర్శించిన చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్**

**కులాలతో రాజకీయం చేయొద్దంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హెచ్చరిక**

కందుకూరు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోని దారకానిపాడు గ్రామంలో ఈ నెల 2న జరిగిన దారుణ హత్యపై కులం కుంపట్లు రాజుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. వైసీపీ నేతలు ఈ హత్యకు, రాష్ట్రంలోని రెండు కులాలకు మధ్య సంబంధం అంటగట్టి చేస్తున్న ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధిత కుటుంబాన్ని కలుసుకుని వాస్తవాలు తెలుసుకోవాలని హోం మంత్రి అనిత, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణలను ఆదేశించారు. దీంతో ఆదివారం రాత్రి మంత్రులు దారకానిపాడు గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మయ్యనాయుడు భార్య సుజాత మాట్లాడుతూ.. తన భర్తది కుల హత్య కాదని స్పష్టం చేశారు. కారుతో గుద్ది చంపిన హరిశ్చంద్రప్రసాద్ కొన్నాళ్లుగా తన భర్తను బెదిరించినట్టు తెలిపారు. తన భర్త హత్యకు కులం రంగు పులమడం బాధగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని తాము కోరుకుంటున్నామని, కులం పేరుతో తమ కుటుంబాన్ని వేధించవద్దని విజ్ఞప్తి చేశారు.

నీచ రాజకీయాలు చేయొద్దు: అనిత

లక్ష్మయ్య నాయుడు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ హామీ ఇచ్చారు. ప్రభుత్వం, పార్టీ తరఫున సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబంతో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఫోన్ చేయించి మాట్లాడించారు. అనంతరం లక్ష్మయ్య నాయుడి భార్య సుజాత, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రులు మీడియాతో మాట్లాడారు. కులాలు, మతాలతో రాజకీయాలు చేయవద్దని ప్రతిపక్ష వైసీపీకి అనిత హితవు పలికారు. లక్ష్మయ్య నాయుడు హత్య అత్యంత కిరాతకంగా జరిగిందని, హత్యకు పాల్పడిన హరిశ్చంద్రప్రసాద్‌ను, అతని తండ్రి మాధవరావును పోలీసులు వెంటనే అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారని తెలిపారు. అయితే ఈ హత్యకు కులాలు, మతాలు అంటకట్టి విద్వేషాలు రెచ్చగొట్టాలని కొందరు ప్రయత్నించడం శోచనీయమన్నారు. ఈ ఘటనకు.. కులాలకు సంబంధం లేదన్నారు. బాధితులు సైతం కులప్రమేయం లేదని చెబుతున్నా, నీచరాజకీయాలు చేస్తున్నవారు తమ ప్రయత్నాలు మానుకోలేదని మండిపడ్డారు. సోషల్ మీడియా ద్వారా కులాల మధ్య చిచ్చు పెట్టడానికి, విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరిధిలో క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి కేసును త్వరగా విచారించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్టు తెలిపారు. ఈ హత్యకు కులాలను ఆపాదించడం సరికాదని, వీలైతే బాధిత కుటుంబానికి సాయం చేయాలని మంత్రి అనిత సూచించారు. వాస్తవ పరిస్థితులను సీఎం చంద్రబాబుకు నివేదిస్తామని మంత్రి తెలిపారు.కులాలను రెచ్చగొట్టడం సరికాదు

తన భర్తను దారుణంగా హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నట్టు లక్ష్మయ్య నాయుడి భార్య సుజాత అన్నారు. ఈ హత్యలో కులాల ప్రమేయం లేదని స్పష్టం చేశారు. కులాలను రెచ్చగొడుతూ జరుగుతున్న వ్యవహారం తమకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "హత్యకు కొద్దిరోజుల ముందు నుంచే.. 'నీ భర్తను చంపేస్తా' అంటూ హరిశ్చంద్ర ప్రసాద్ బెదిరించాడు. ఆ విషయం నా భర్తకు కూడా చెప్పాను. చివరకు అన్నంతపని చేశాడు. వారిని కఠినంగా శిక్షించాలి. మా కుటుంబానికి రక్షణ కల్పించాలి." అని సుజాత విజ్ఞప్తి చేశారు. "నాకు న్యాయం జరిగేలా చూస్తామని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. నా ఆవేదనను వారికి వివరించాను. కఠిన చర్యలు తీసుకోవాలని కోరాను. సీఎం నాకు ధైర్యాన్నిచ్చారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మా కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తులను జైలు నుంచి బయటకు రానీయకుండా చూడాలని కోరాను." అని సుజాత అన్నారు.దోషులను శిక్షిస్తాం: సీఎం, డిప్యూటీ సీఎంలక్ష్మయ్య నాయుడు కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు. ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. కాగా.. మంత్రుల వెంట వచ్చిన తాడేపల్లి గూడెం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.. బాధిత కుటుంబ సభ్యులకు రూ. 2.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. కులాల కుంపట్లు రాజేస్తున్న వైసీపీ: నిమ్మలపాలకొల్లు అర్బన్: రాజకీయ దిగజారుడు తననానికి వైసీపీ నిదర్శనమని, కులాల కుంపట్లు రాజేయాలనుకోవడం రాక్షస మనస్తత్వమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు ఘటనకు కులం రంగు పులిమి విష ప్రచారం చేయడం తగదన్నారు. కులం రంగు పులిమి అక్కడ శవ రాజకీయం చేస్తున్నారని వైసీపీ నాయకులపై ఆయన విరుచుకుపడ్డారు. ఇరువురి వ్యక్తి గత గొడవలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆ రెండు కులాలకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఈ ఘటనలో నిందితుడిని, అతని తండ్రిని ప్రభుత్వం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిందన్నారు. వాస్తవాన్ని వక్రీకరించి కుల రంగు పులమడం మానుకోవాలని హితవు పలికారు.

# జైలులో ఖైదీలకు గుట్కాలు, బిర్యానీలు రాజమండ్రి సెంట్రల్ జైలులో సిబ్బంది నిర్వాకం




రాజమహేంద్రవరం, అక్టోబరు 19 తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో గుట్టుగా జరుగుతున్న అక్రమాలు వెలుగు చూశా యి. ఖైదీలకు గుట్కాలు, బిర్యానీలను జైలు సిబ్బంది అక్రమంగా సరఫరా చేస్తున్నారు. జైలు ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లో బషీర్, సుషీల్ అనే ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. అదే సెక్షన్‌లో రామకృష్ణ అనే ఖైదీ సహాయకుడిగా పనిచేస్తున్నాడు. అతని బంధువుల ద్వారా బషీర్‌కి రూ.వెయ్యి, సుషీల్‌కి రూ.2వేలు ఆన్‌లైన్ ద్వారా పంపించా రు. దీంతో వారిద్దరూ గుట్కాలు, బిర్యానీలు తీ సుకెళ్లి రామకృష్ణకు అందిస్తున్నారు. జైలు ఉద్యోగి అనుమానంతో ఆదివారం ఓ ఖైదీని తనిఖీ చేయగా గుట్కా ప్యాకెట్ బయటపడింది. దీనిపై కూపీ లాగడంతో 20 గుట్కా ప్యాకెట్లను గుర్తించారని తెలుస్తోంది. సుషీల్ మూడు నెలల కిందట కారుణ్య నియామకం కింద ఉద్యోగంలో చేరారు. సెంట్రల్ జైలు పరిపాలనా భవనంలో సమారు 15 వరకూ సెక్షన్లు ఉంటాయి. సిబ్బంది కొరత కారణంగా పలు సెక్షన్లలో చదువుకున్న ఖైదీలతో పని చేయించుకుంటున్నారు. వాస్తవానికి పరిపాలనా భవనంలో పనులకు ఖైదీలను వినియోగించకూడదని ఉత్తర్వులు ఉన్నాయి. గుట్కాలు, బిర్యానీల విష యం ఆదివారం ఉదయం బయటపడినప్పటికీ అధికారు లు ఫిర్యాదు చేయడానికి వెనుకాడినట్టు సమాచారం. తర్జనభర్జనల అనంతరం చివరకు రాత్రి 8 గంటల సమయం లో పోలీసులకు ఫిర్యాదు అందింది. సెంట్రల్ జైల్లో ఏం జరుగుతున్నా అధికారులపై తీసుకొనే చర్యల్లో తీవ్రత లేకపోవడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జైళ్ల శాఖ కోస్తాంధ్ర ప్రాంత డీఐజీ కార్యాలయం సెంట్రల్ జైలుకు సమీపంలోనే ఉన్నా కూడా జైలులో యథేచ్ఛగా అక్రమాలు జరుగుతుండటం విస్మయానికి గురిచేస్తోంది.

# పక్కా ప్రణాళికతో వందల కోట్లు కొల్లగొట్టిన పప్పు వ్యాపారులు

**గత ప్రభుత్వాధికారులతో కుమ్మక్కు**

**నకిలీ సహకార సొసైటీలు సృష్టి**

**కోట్లు కొల్లగొట్టిన వెంకటేశ్వరరావు, దేశ మురళి, మస్తాన్‌రావు**

**ఐటీ అధికారుల సోదాల్లో 500కోట్లకు పైగా అక్రమాలు వెలుగులోకి**



రైతులు పండించిన పప్పు ధాన్యాలకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసి సామాన్యులకు అందించాలన్నది కేంద్ర ప్రభుత్వ ఆశయం..! అయితే అవినీతి అధికారుల చేతుల తడిపి ఆ నిత్యావసరాలను నల్లబజారుకు తరలించి కోట్లు కొల్లగొట్టాలనేది బడా వ్యాపారుల లక్ష్యం..! వారికి సహకరించి ఎన్నికల ఖర్చుల కోసం కోట్లాది రూపాయలు లాగేయాలన్నది వైసీపీ నేతల స్వార్థం..! పై మూడింట్లో రెండు నెరవేరాయి..! సామాన్యులకు సరసమైన ధరలకు నిత్యావసరాలు లభించడం మినహా... పప్పుధాన్యాల వ్యాపారులకు వందల కోట్ల ఆదాయం.. వైసీపీ నేతలకు పదుల కోట్లలో ఎన్నికల వ్యయం.. సమకూరాయి..! మరోవైపు అవినీతి అధికారులకూ ఆశించిన స్థాయిలోనే ముడుపులు అందాయి..! గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పప్పుధాన్యాల ధరల పెరుగుదల వెనుక ఉన్న అక్రమార్కుల బండారం బయటపడింది. విజయవాడ, గుంటూరు, వినుకొండ, తెనాలి, కర్నూలు, విశాఖపట్నంలోని పప్పు వ్యాపారుల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు ఆదాయపుపన్ను శాఖకు లభించాయి. ఏపీతో పాటు హైదరాబాద్‌లోనూ ఏకకాలంలో 25 బృందాలు జరిపిన సోదాల్లో విస్తుపోయే రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. పప్పు వ్యాపారులు పచ్చిపప్పు, పెసరపప్పును పక్కదారి పట్టించి 500 కోట్లకు పైగా కొల్లగొట్టినట్లు తేలింది. ఈ దందాకు సహకరించిన మాజీ మంత్రి ద్వారా గతేడాది ఎన్నికల ముందు భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు బ్యాంకు స్టేట్‌మెంట్లు లభించాయి. అక్రమంగా సంపాదించిన వందల కోట్లు విదేశాలకు తరలించి అమెరికాలోనూ ఆస్తులు పోగేసుకున్నట్లు ఆదాయ పన్ను శాఖ గుర్తించింది. నలుగురు కీలక వ్యాపారుల ఆర్థిక లావాదేవీలు, వ్యాపార రికార్డులు, బిల్లులు కావాలంటూ ఐటీ శాఖను ఈడీ వివరాలు అడిగింది. దీంతో ఏ క్షణంలోనైనా మనీలాండరింగ్ కేసు మీదపడే అవకాశం ఉందంటూ ఏపీలోని పప్పు వ్యాపారుల వెన్నులో వణుకు మొదలైంది.

దోపిడీ ఎలా జరిగిందంటే..

నిత్యావసర వస్తువుల ధరలు సమాన్యుడికి అందుబాటులో ఉంచేందుకు వీలుగా కేంద్రం నేషనల్ కో ఆపరేటివ్ కన్జుమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌సీసీఎఫ)ను స్థాపించింది. వివిధ రాష్ట్రాల్లో రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సహకార సంఘాల ద్వారా సామాన్యులకు సరఫరా చేయడమే దీని లక్ష్యం. ఆహారధాన్యాలు, పప్పులు, చక్కెర, నూనెలు తదితర నిత్యావసరాలు, ప్రజలకు ప్రభుత్వాలు అందించే పీడీఎసతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం ఎన్‌సీసీఎఫ్ సహకార సంఘాల ద్వారానే సరఫరా చేస్తుంది. అయితే రాష్ట్రంలోని కొందరు పప్పుధాన్యాల బడా వ్యాపారులు ఎన్‌సీసీఎఫ్ అధికారులతో కుమ్మక్కై వందల కోట్లు దోచేశారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి కేంద్రం సేకరించిన పప్పును సామాన్యులకు సరసమైన ధరలకు విక్రయించాల్సిన కోఆపరేటివ్ వ్యవస్థను చేతుల్లోకి తీసుకుని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించారు. ఏపీలో నాలుగేళ్లుగా జరుగుతున్న ఈ బాగోతం గురించి హైదరాబాద్ అగ్రికల్చర్ కో–ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హాకా)కు వరుసగా ఫిర్యాదులు అందాయి. వారిని ఏపీ పప్పు వ్యాపారులు ఏ విధంగా మోసగిస్తున్నారో ఫిర్యాదుల్లో స్పష్టంగా ఉండటంతో ఇది తమ పరిధి కాదని పేర్కొంటూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) ఉన్నతాధికారికి ఆ ఫిర్యాదులను ఫార్వర్డ్ చేశారు. వాటిని పరిశీలించిన ఎఫ్‌సీఐ అధికారులు దీనిలో ఎన్‌సీసీఎఫ్ ఉన్నతాధికారుల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. దీనిపై ప్రధాన మంత్రి కార్యాలయానికి నివేదిక ఇవ్వడంతో ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏపీ, తెలంగాణల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టి భారీగా అక్రమాలు, ఆదాయానికి మించిన ఆస్తులను గుర్తించారు. మరోవైపు ఎన్నికల ముందు వందల కోట్ల రూపాయలు విత్‌డ్రా చేయడాన్ని పసిగట్టారు. ఆ సొమ్ము వైసీపీ నేతల ఎన్నికల ఖర్చులకు కొంత ఇచ్చినట్లు తెలిసింది. మరికొంత విదేశాలకు తరలినట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు.

ఆ బడా వ్యాపారులు ఎవరు..

వేల కోట్ల రూపాయల టర్నోవర్ చేసే బడా వ్యాపారుల్లో గుంటూరుకు చెందిన కమీషన్ ఏజెంట్ సకల వెంకటేశ్వరరావు, విజయవాడకు చెందిన వ్యాపారి దేశ మురళి, విశాఖపట్నానికి చెందిన పలక, బలపం వ్యాపారి మస్తాన్‌రావు మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు సరఫరా చేసేందుకు గత వైసీపీ ప్రభుత్వంలో టెండర్లు వేయడంతోనే ఈ ముగ్గురు రింగ్ మాస్టర్ల దోపిడీకి బీజం పడింది. గత ప్రభుత్వంలో ముగ్గురు మంత్రుల సహకారం, కొందరు బ్యూరోక్రాట్ల సహాయంతో వీరు టెండర్లు దక్కించుకునేవారు. ఎన్‌సీసీఎఫ్ ద్వారా తక్కువధరకు పప్పుధాన్యాలు దక్కించుకుని మార్కెట్ ధరకు బయట విక్రయిస్తే భారీగా సంపాదించవచ్చని వారు ఎత్తుగడ వేశారు. దేశ మురళి గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రి సహకారం తీసుకుంటే.. మస్తాన్ రావు బ్యూరోక్రాట్ల అవసరాలు తీర్చి వారిని బుట్టలో వేసుకున్నాడు. వెంకటేశ్వరరావు ఎన్‌సీసీఎఫ్ నుంచి పప్పులు తెచ్చుకోవడానికి అవసరమైన నకిలీ కోఆపరేటివ్ సొసైటీలను సృష్టించాడు. ముగ్గురూ కలిసి తక్కువ ధరకు శనగ పపు, పెసర పప్పు కొనుగోలు చేసి 10 నుంచి 15 శాతం ప్రభుత్వానికి సరఫరా చేసి మిగతాదంతా బయటి మార్కెట్లో అధిక లాభాలకు విక్రయించారు.

అక్రమ సొమ్ముతో దేవుడికి నగలు.. అమెరికాలో ఆస్తులు

పప్పు ధాన్యాల వ్యాపారంలో అక్రమంగా సంపాదించిన సొమ్ములో నుంచి దేవుడి వాటాగా వెంకటేశ్వరస్వామికి విశాఖపట్నానికి చెందిన పలక, బలపం వ్యాపారి బరువైన బంగారు హారం బహుమతిగా అందజేసినట్లు అధికారులు చెబుతున్నారు. విజయవాడ వ్యాపారి వందల కోట్ల ఆస్తులు పోగేసి.. అమెరికాలో అన్న పేరుతో ఆస్తులు సమకూర్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వ్యాపారి ఎవరెవరితో ఎలాంటి లావాదేవీలు జరిపారనే వివరాలు కూడా సేకరిస్తున్నారు. ఎటువంటి సహకార సంఘాలు లేకున్నా ఈ ముగ్గురి నకిలీ సొసైటీలను సిఫారసు చేసిన ఏపీ వ్యవసాయ, సివిల్ సప్లయిస్ అధికారులు మొదలుకొని నేరుగా ఎన్‌సీసీఎఫ్ ఉన్నతాధికారితోనే తరచూ వెంకటేశ్వరరావు జరిపిన సంబాషణలు, అంతర్గత లావాదేవీలన్నీ ఈడీ అధికారులు వెలికి తీస్తారని చెబుతున్నారు.

# రెయిన్ అలర్ట్ .. ఆ జిల్లాల్లో భారీ వర్షాలు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో వాతావరణ ప్రభావంతో కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఒకవైపు ఎండలు, మరోవైపు వర్షాలు పడుతున్నాయి. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలూ దంచికొడుతున్నాయి. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఏపీ వాసులకు మరో రెయిన్ అలర్ట్ వచ్చింది. మంగళవారం నాడు ఏపీలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థతెలిపింది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అలానే రానున్న 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ –వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండం గా బలపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంగళ, బుధవారాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నాడు బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. మిగతా జిల్లాల్లోనూ పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వర్షం కురిసే సమయంలో ప్రజలు పొలాల్లో, చెట్ల కింద ఉండొద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు.



# సినిమా



## ప్రముఖ హాస్య నటుడు కన్నుమూత..

ప్రముఖ నటుడు అస్రానీ 84 సంవత్సరాల వయసులో మరణించారు. ఆయన మేనల్లుడు అశోక్ అస్రానీ ఈ వార్తను ధృవీకరించారు. హిందీ సినిమా రంగంలో సీనియర్, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన గోవర్ధన్ అస్రానీ ఈ సాయంత్రం 4 గంటల ప్రాంతంలో దీర్ఘకాలిక అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. రాజస్థాన్‌లోని జైపూర్ నివాసి అయిన అస్రానీ జైపూర్‌లోని సెయింట్ జేవియర్స్ స్కూల్ నుండి విద్యను అభ్యసించారు.

హాస్య నటన రంగానికి అస్రాని అందించిన సహకారం అమూల్యమైనది. అనేక దశాబ్దాలుగా, ఆయన హిందీ సినిమాకు అనేక చిరస్మరణీయ పాత్రలను పోషించారు. ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అస్రాని కెరీర్ అతని బహుముఖ ప్రజ్ఞ, దీర్ఘాయువుకు నిదర్శనం. ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో రాణిస్తూ.. 350 కి పైగా చిత్రాల్లో నటించారు. హాస్య, సహాయ నటుడిగా ఆయన అత్యంత ముఖ్యమైన సహకారం, ఈ పాత్రలు అనేక ప్రధాన హిందీ చిత్రాలకు వెన్నెముకగా నిలిచాయి.

1970లు అతని కెరీర్ శిఖరాగ్ర స్థాయికి చేరుకుంది. ‘మేరే అప్నే’, ‘కోషిష్’, ‘బావర్చి’, ‘పరిచయ్’, ‘అభిమాన్’, ‘చుప్కే చుప్కే’, ‘చోటీ సి బాత్’, ‘రఫూ చక్కర్’ వంటి దిగ్గజ చిత్రాలలో నటించి, అత్యంత క్యారెక్టర్ నటులలో ఒకరిగా ఎదిగాడు. 1975లో విడుదలైన అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రం ‘విచిత్రమైన జైలు వార్డెన్’ పాత్ర మరపురాని సాంస్కృతిక గీటురాయిగా మారింది. కామిక్ టైమింగ్, డైలాగ్ డెలివరీలో అతను తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు.

నటనతో పాటు, అస్రాని చిత్రనిర్మాణంలోని ఇతర కోణాల్లో కూడా చెప్పుకోదగ్గ విజయాలు సాధించారు. ముఖ్యంగా 1977లో విమర్శకుల ప్రశంసలు పొందిన హిందీ చిత్రం ‘చల మురారి హీరో బన్నే’లో కొన్ని చిత్రాలలో ప్రధాన హీరోగా విజయవంతంగా మారారు. ఈ చిత్రాన్ని ఆయనే రచించి దర్శకత్వం వహించారు. ‘సలాం మేమ్‌సాబ్’ (1979) వంటి చిత్రాలతో పాటు తన కెరీర్‌లో అనేక ఇతర చిత్రాలతో దర్శకుడిగా కూడా ఆయన ప్రయత్నించారు. ఆయన పని గుజరాతీ సినిమా వరకు విస్తరించింది, అక్కడ ఆయన ప్రధాన పాత్రలు పోషించి 1970లు, 1980లలో గణనీయమైన విజయాన్ని సాధించారు. బహుళ సృజనాత్మక పాత్రలను అన్వేషించాలనే ఈ సంకల్పం కేవలం నటుడి పరిధికి మించి సినిమా కళ పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది.





## రోజూ నాలుగు ఈ పండ్లు తిన్నారంటే.. బీపీ తగ్గడంతో పాటు గుండె బలంగా ఉంటుంది..!

నేటి వేగవంతమైన,ఒత్తిడితో కూడిన జీవితం అన్ని వయసుల వారిని ఏదో ఒక విధంగా ప్రభావితం చేసింది. ఆహారపు అలవాట్లు క్షీణించాయి. నిద్రలేమి వెంటాడుతోంది. శరీర కార్యకలాపాలు దాదాపు సున్నా అయ్యాయి. అటువంటి పరిస్థితిలో మన శరీరంలో మనం తక్కువ శ్రద్ధ చూపే భాగం అంటే కడుపు ఎక్కువగా ప్రభావితమవుతుంది. సాధారణంగా బొడ్డు కొవ్వు అని పిలువబడే ఉదర కొవ్వు ఆరోగ్యానికి ప్రమాదకరం. ఇది క్రమంగా మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు ఈ సమస్యతో పోరాడుతున్నారు. పరిష్కారంగా వారంతా జిమ్ లేదా మార్కెట్లో లభించే ఖరీదైన, రసాయనాలతో నిండిన ఉత్పత్తుల వైపు చూస్తున్నారు. దీని ప్రభావం నెమ్మదిగా లేదా శాశ్వతంగా ఉండదు. కానీ, ఆయుర్వేద పద్ధతులను ఉపయోగించడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అదేలాగో ఇక్కడ చూద్దాం..

టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో వాత, పిత్త, కఫ సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. అవి సహజమైన డిటాక్స్‌గా పనిచేస్తాయి. శరీరాన్ని తేలికగా, శుభ్రంగా, శక్తివంతంగా ఉంచుతాయి. ముఖ్యంగా, వీటిని ఏ వయసు వారైనా ఆహారంలో చేర్చుకోవచ్చు. ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు.

రోజుకు రెండుసార్లు భోజనానికి ముందు 3 నుండి 4 పండిన టమోటాలు తినడం వల్ల బొడ్డు కొవ్వు క్రమంగా తగ్గుతుంది. టమాటాలలోని పోషకాలు శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కొవ్వును వేగంగా కాల్చడానికి సహాయపడుతుంది. టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది శరీరం నుండి హానికరమైన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. శరీరం లోపలి నుండి శుభ్రంగా ఉన్నప్పుడు, జీవక్రియ కూడా మెరుగ్గా పనిచేస్తుంది.టమాటాలలో విటమిన్లు ఎ, సి, పొటాషియం, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది. కేలరీలను నెమ్మదిగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది.

టవోటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సాధారణ కడుపు సమస్యలను తగ్గిస్తుంది. అల్పాహారం, రాత్రి భోజనానికి ముందు టమాటాలు తినడం వల్ల వేగవంతమైన ఫలితాలు కనిపిస్తాయి. కొంతమంది రుచి కోసం కొద్దిగా రాతి ఉప్పు, నల్ల మిరియాలు కూడా కలుపుకుంటారు. ఇది మరింత రుచికరమైనదిగా చేస్తుంది. శరీరంలో మంట లేదా వేడిని నివారిస్తుంది.



## పీరియడ్స్ నొప్పులు తగ్గాలా? ఈ సింపుల్ టిప్స్ పాటిస్తే నెలసరిలోనూ ఫుల్ యాక్టివ్..!


మహిళల శరీరంలో పీరియడ్స్ అనేది ఒక సహజ ప్రక్రియ. క్రమం తప్పకుండా ఉండటం ఆరోగ్యానికి చాలా కీలకం. అయితే, చాలా మంది మహిళలకు పీరియడ్స్ అనేది తీవ్రమైన సమస్య. వారు మానసిక స్థితిలో మార్పులనే కాకుండా భరించలేని నొప్పి, తిమ్మిరిని కూడా ఎదుర్కొంటారు. ముఖ్యంగా వారికి పీరియడ్స్ మొదటి మూడు రోజులలో కొందరు తీవ్రమైన నొప్పి, తిమ్మిరిని అనుభవిస్తారు. దీని వలన రోజువారీ పనులు చేయడం కష్టమవుతుంది. చాలా మంది మహిళలు నొప్పి నుండి ఉపశమనం పొందడానికి మందులను ఆశ్రయిస్తారు. కానీ, నొప్పి నివారణ మందులు శరీరంపై అనేక ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. మందులకు బదులుగా, మీరు మీ పీరియడ్స్ తిమ్మిరిని ఇంటి నివారణలతో చికిత్స చేయవచ్చునని పలువురు పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బాధాకరమైన పీరియడ్స్ నుండి ఉపశమనం పొందడానికి ఐదు నివారణలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ చూద్దాం..యోగాతో మీ నొప్పిని తగ్గించుకోవచ్చు. మత్స్యాసనంగా పిలువబడే యోగా భంగిమ ఈ సమయంలో చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. ఈ యోగా భంగిమ దిగువ శరీరానికి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది ఋతు ప్రవాహం సజావుగా సాగడానికి దారితీస్తుంది. అలాగే, మీ ఋతు కాలంలో ఎటువంటి దూకుడు వ్యాయామాలు చేయరాదు. ఈ సమయంలో సోంపు నీటిని తాగవచ్చు. దీనిని తయారు చేయడానికి ఒక గ్లాసు నీరు తీసుకొని ఒక టీస్పూన్ సోంపు గింజలను వేయాలి. ఒక చిటికెడు క్యారమ్ గింజలను కూడా వేసుకోవాలి. తరువాత, ఈ నీటిని బాగా మరిగించి వడకట్టండి. ఋతు నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి రోజంతా ఈ నీటిని త్రాగండి. ఇది శరీరంలో చిక్కుకున్న వాయువు, ఉబ్బరం నుండి ఉపశమనం పొందటానికి కూడా సహాయపడుతుంది.

## హే మ్యాన్ కమ్ టు మై క్యాబిన్.. ఫోటో గ్రాఫర్ ను బస్సులోకి రమ్మన్న రోహిత్ శర్మ..

ఆస్ట్రేలియాతో జరగనున్న కీలకమైన రెండవ వన్డే కోసం అడిలైడ్ చేరుకున్న భారత క్రికెట్ జట్టుకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. అభిమానులు టీమిండియా ఆటగాళ్లను చుట్టుముట్టారు. సోమవారం సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక వీడియోలో రోహిత్ శర్మ విలేకరులు తమలో తాము మాట్లాడుకుంటుండగా, బస్సులోకి ఆహ్వానిస్తున్నట్లుగా సైన్ చూస్తూ కనిపించాడు. భారత క్రికెట్ జట్టు అడిలైడ్‌కు చేరుకోగానే అభిమానులు, ఫోటోగ్రాఫర్ల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. రోహిత్ శర్మ బస్సులోకి వెళ్ళేటప్పుడు, విలేకరుల వైపు చూసి, ఏదో చెప్పి, వారిని బస్సులోకి ఆహ్వానిస్తున్నట్లుగా ఒక సైగ చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే సమయంలో విరాట్ కోహ్లీ అభిమానుల ఆటోగ్రాఫ్‌లు తీసుకున్న తర్వాత టీమ్ బస్సులోకి వెళ్ళాడు.సిరీస్ ఓపెనర్‌లో మిచెల్ మార్ష్, అతని జట్టు చేతిలో ఓడిపోయిన తర్వాత, టీమిండియాకు రెండవ వన్డేలో గెలవడం చాలా ముఖ్యం. మొదటి మ్యాచ్‌లో నిరంతరాయంగా వర్షం అంతరాయాలు ఏర్పడటం భారత్ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవడానికి ప్రధాన కారణం. చివరి సుదీర్ఘ విరామం తర్వాత, మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించగా, భారత్ 136/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా ఏడు వికెట్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.మొదటి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ విఫలమైనప్పటికీ, మాజీ భారత ఓపెనర్ సునీల్ గవాస్కర్ రాబోయే రెండు మ్యాచ్‌లలో ఈ అగ్రశ్రేణి ఆటగాళ్లు పెద్ద స్కోర్లు




చేస్తారని సూచించారు. మార్చి తర్వాత మొదటిసారి అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నందున, వారికి కొంత సమయం ఇవ్వాలని అభిమానులను కోరారు. అతను ఇండియా టుడేతో మాట్లాడుతూ.. “వారు బహుశా ఆస్ట్రేలియాలోని అత్యంత బౌన్సీ పిచ్‌పై ఆడుతున్నారు. ముఖ్యంగా కొన్ని నెలలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేని ఆటగాళ్లకు ఇది అంత సులభం కాదు. శుభమన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ కూడా రెగ్యులర్‌గా ఆడుతున్నప్పటికీ, ఇది వారికి కూడా సవాలుతో కూడుకున్నది. భారత్ ఇప్పటికీ చాలా, చాలా మంచి జట్టు. రోహిత్, కోహ్లీ రాబోయే రెండు మ్యాచ్‌లలో భారీ స్కోర్లు చేస్తే ఆశ్చర్యపోకండి.” గతసారి ఈ రెండు జట్లు అడిలైడ్‌లో వన్డే ఆడినప్పుడు భారత్ ఆస్ట్రేలియాను ఓడించింది. ఈసారి కూడా అదే ఫలితం వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.